# ECHO OF HIS CALL

# ప్రతిధ్వనించు పిలుపు

TELUGU

REACHING NATIONS

India's National Spiritual Newspaper

₹ 10/-

Published monthly in ENGLISH, TAMIL, MALAYALAM, TELUGU, HINDI, KANNADA, MARATHI, BENGALI, GUJARATI, ODIYA, ASSAMESE, PUNJABI, NEPALI, URDU, SINHALA & AFRIKAN

Editor : S. SAM SELVA RAJ | 16 Languages | Associate Editor: Bro. N. Mohan Babu

Vol. XXIX | YEAR OF OUR LORD JESUS CHRIST, JULY 2024 | NO. 08


## THE HOLY BIBLE

**Please memorize this portion**

కీర్తనలు 92:1-10

1. యెహోవాను స్తుతించుట మంచిది
2. మహోన్నతుడా, నీ నామమును కీర్తించుట మంచిది.
3. ఉదయమున నీ కృపను ప్రతి రాత్రి నీ విశ్వాస్యతను పది తంతుల స్వరమండలముతోను గంభీర ధ్వనిగల సితారాతోను ప్రచురించుట మంచిది
4. ఎందుకనగా యెహోవా, నీ కార్యముచేత నీవు నన్ను సంతోషపరచుచున్నావు నీ చేతిపనులబట్టి నేను ఉత్సాహించుచున్నాను
5. యెహోవా, నీ కార్యములు ఎంత దొడ్డవి! నీ ఆలోచనలు అతి గంభీరములు
6. పశుప్రాయులు వాటిని గ్రహింపరు అవివేకులు వివేచింపరు
7. నిత్యనాశనము నొందుటకే గదా భక్తిహీనులు గడ్డివలె చిగుర్చుదురు చెడుపనులు చేయు- వారందరు పుష్పించుదురు
8. యెహోవా, నీవే నిత్యము మహోన్నతుడవుగా నుందువు
9. నీ శత్రువులు యెహోవా, నీ శత్రువులు నశించెదరు చెడుపనులు చేయువారందరు చెదరిపోవుదురు.
10. గురుపోతు కొమ్మువలె నీవు నా కొమ్ము పైకెత్తితివి క్రొత్త తైలముతో నేను అంటబడితిని



# మీ అభిషేకమును కాపాడుకొనుము!

## PROTECT YOUR ANOINTING!

గౌరవనీయులైన ముఖ్య సంపాదకురాలు, రెవరెండ్. ఏంజెలిన్ సెల్వకుమారి



ప్రతినెల 16 వేరు వేరు భాషలలో ఈ మాసపత్రికను ప్రపంచ వ్యాప్తముగా నమ్మకముగా చదువు ప్రతిధ్వనించుపిలుపు కుటుంబ సభ్యులందరికి మన ప్రభువు మరియు రక్షకుడైన యేసుక్రీస్తు నామమున శుభములు తెలియజేయుచున్నాము. ... వర్తమాన భూత భవిష్యత్కాలములో ఉండు మన నిత్య దేవునినుండి కృపా సమాధానములు మీకు కలుగునుగాక (ప్రకటన 1:4).

ఈ వచనము ప్రతి పరిస్థితిలో గొప్ప నిశ్చయతను నాకు అనుగ్రహించును, ఏలయనగా నేను కలిగియున్న దేవుడు నా గతమును, వర్తమానమును మరియు భవిష్యత్తును ఎరిగి ఒక స్నేహితుడిగా మరియు సహకారిగా నాతో నడచుచున్నాడు. ఈ నిశ్చయతతో, అంతరంగ పురుషుని యందు సమాధానము కలిగి నేను రేపటిని గురించిన అనిశ్చితతలను ఎదుర్కొనగలను, జగత్తు పునాది వేయబడకమునుపే దేవుడు నా కొరకు కలిగియున్న ప్రణాళిక మరియు ఉద్దేశమందు ధైర్యము కలిగియుండగలను. (ఎఫెసీ...2:10)

తరువాయి భాగము 3వ పేజిలో



ప్రతిధ్వనించు పిలుపు

## క్రిస్టియన్ యూట్యూబ్ ఛానెల్!

పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారితో కలసి ప్రార్థించు అవకాశమును !

5 నిమిషముల వర్తమానము మరియు ప్రార్థన!!

**ఇంగ్లీషు, హిందీ, తమిళ్ మరియు తెలుగు**

**ప్రతి దినము- ఉదయము 2 గంటలకు.**

తమిళ్ ఆదివారపు కార్యక్రమము- ఉదయము 8 : 30 నిమిషములకు.

ECHO OF HIS CALL - (1969-2019 GOLDEN JUBILEE YEAR)

## from your dearly beloved brother...

REACHING NATIONS





... మీయందు దయచూపవలెనని యెహోవా ఆలస్యము చేయుచున్నాడు, .... యెషయా 30 : 18.

### మా మిషన్ విధానము

ఆది అపొస్తలుల మరియు పూర్వీకుల బోధనలను ఎటువంటి మార్పు లేకుండ ప్రస్తుత తరమునకు మేము పూర్తి వివరణలతో బోధింపబడ్డులమైయున్నాము. ఇది అవసరమైన గడియయై ఉన్నది.

ప్రభువునందు ప్రియులారా,

మన ప్రభువు మరియు రక్షకుడైన యేసుక్రీస్తు సాటిలేని నామమున ప్రేమతో మీకు శుభములు తెలియజేయుచున్నాము!

దేవుని కృపచేత మేము మా సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాలను మరియు మా నెహెమ్యా బైబిల్ కళాశాలలను 2024 మరియు 2025వ సంవత్సరమునకుగాను తిరిగి ప్రారంభించ గలిగాము. మీ ప్రార్థనలలో దయచేసి ఈ సంస్థలను జ్ఞాపకము చేసుకొని సహకరించండి.

భవిష్యత్తులో ఎవరైనా స్వతంత్రముగా ప్రభువును సేవించాలి అనుకుంటే, వారు వేదాంత విద్యలో ఏదో ఒక కోర్సు సర్టిఫికెట్‌ను కలిగియుండాలని మనకు అర్థము అవుతుంది. మరియు వారు సరియైన సంస్థకు జతపరచబడియుండాలి. మా నెహెమ్యా బైబిల్ కళాశాలలు ఈ విషయములో మీకు సహాయము చేయుటకు సిద్ధపడియున్నాయి. సాయంకాలపు వేళలలో తమిళ భాషలో తరగతులు నిర్వహించబడును. ఎవరైతే హిందీ భాషలో చదువుకోవాలని కోరుకొనుచున్నారో వారికి మేము రెసిడెన్షియల్ సౌలభ్యమును కూడ అందిస్తాము. ఈ విషయములో ఎవరైతే అక్కఱ కలిగియున్నారో వారు దయచేసి మమ్ములను సంప్రదించండి.

మా నెహెమ్యా బైబిల్ కళాశాలల నుండి గ్యాడ్యుయేషన్ పొందిన విద్యార్థులు ప్రస్తుతము పరిచర్యలో ఉన్నారు మరియు పాత విద్యార్థులు సహవాసములో ఉన్నారు మరియు నెహెమ్యా బైబిల్ కళాశాలల యొక్క పాత విద్యార్థుల మీటింగ్ 13-05-2024వ సంవత్సరమున నిర్వహించబడినది. 2023-2024 అకాడమిక్ సంవత్సర-మునకుగాను గ్రాడ్యుయేషన్ కార్యక్రమము 01-06-2024వ తేదిన సాయంకాలము 5 గంటలకు నిర్వహించబడినది. 38 మంది విద్యార్థులు ఈ సంవత్సరము గ్రాడ్యుయేషన్ పొందారు మరియు వారి పరిచర్య కొరకై అనేక మిషన్ కేంద్రాలకు వెళ్లారు.



*Alumini member of Nehemiah Bible College*



*The Graduation Service for the academic year 2023-2024*

HON. EDITOR-IN-CHIEF
Rev. Angeline S. Kumari, M.A., M.Sc., M.Ed.
HON. MANAGING EDITOR
Pastor Alex Samson Sam, B.Th., M.Div.
GENERAL MANAGER
Bro. N. Prakasam, M.A., M.Sc.(C&P), PGDHRM, MBA.
ADMINISTRATION
Sis. Jesy Veena Sam
Adv. K. Puratchivendan, M.Com., C.A., B.L.
Dr. P.E.R. Premchand, M.Sc., M.A., M.Ed., Ph.D.
Dr. C.G.S. Baburao, B.Tech., M.Tech. (DM), Ph.D.
Dr. Rabinder Boaz, M.S. (CMC)
EDITORIAL BOARD
Dr. Serena Bevin, M.A., M.Phil., B.Ed.
Sis. Sajini Cherian
Sis. L. Mariya Anjalin, M.A., M.Sc., B.Ed.
Rev. Dr. K.R. Rajasekaran
EDITOR, PUBLISHER & PRINTER
Pastor S. SAM SELVA RAJ
Echo of His Call Printers
10, Mohammed Abdullah 2nd Street,
Chepauk, Chennai- 600 005, India.
Phone : (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766
Cell : (+91) 98410 71852, 98412 71858 95661 31858
E.MAIL
sam@echoofhiscall.org
biblecor@yahoo.co.in
WEBSITES
www.echoofhiscall.org
www.stpaulsmatriculation.com
YOUTUBE CHANNEL
Echo of His Call

Our Ministries: ECHO OF HIS CALL Monthly Magazines (16 languages) BIBLECOR - Postal Courses (3 languages) YouTube Ministry Online Courses Theological Correspondence Courses (2 languages) Church Planting Nehemiah Bible Colleges Gospel Printing Press Great Commission Partners St. Paul's Matriculation School Crusades Community Development

నెహెమ్యా బైబిల్ కళాశాలలకొరకు మేము ఎక్కువమంది విద్యార్థులు తమిళ్ అదే విధముగా హిందీ బాషలలో చదువుకొనుటకు అక్కఱగా కలిగియున్నాము. దయచేసి మాకు సహాయము చేయండి మరియు దేవుని సేవించాలనే ఆశ కలిగియున్న విద్యార్థులను పరిచయము చేయండి.

మా పరిచర్యలన్నిటిని చాలా ప్రత్యేక మార్గములో నిర్వహించుటకు మరియు అభివృద్ధి చేసుకొనుటకు మేము అక్కఱ కలిగియున్నాము. మాసపత్రిక డిజైనర్స్, మాసపత్రికలోని ఆర్టికల్స్‌ను అనువాదము చేయుటకు అనువాదకులు, మా ముద్రణాయంత్రములో పనిచేయుటకు సహకారులు, యంత్రము దగ్గర టెక్నిషియన్లు. మీడియా టెక్నిషియన్లు, డ్రైవర్లు, వాచ్‌మెన్లు, కంప్యూటర్ టైపిస్టులు, డి టి పి ఆపరేటర్లు, ఆంగ్ల పాఠశాలలో బోధించుటకు ఉపాధ్యాయులు, సంఘములలో అనువాదము చేయువారు, మిషనరీలు, పూర్తికాల ఉప కాపరులు అను మొదలగువారు. పరిచర్యలో, అన్ని ఫీల్డులలో మాతో పనిచేయుటకు మేము స్త్రీ మరియు పురుషులను అక్కఱగా కలిగియున్నాము. ఈ ప్రజలు దర్శనము మరియు నిజాయితీని కలిగియుండాలని మేము ఎదురుచూచున్నాము. మా పరిచర్యలు విస్తరించుచున్నాయి. అయితే మాకు సహాయము చేయుటకు తగిన ప్రజలను మేము కనుగొనలేకపోవుచున్నాము. మాకు సహాయము చేయుటకు మీరు ఏ విధముగా సహకరించగలరో ఆ విధముగా సహకరించాలని మనవి చేయుచున్నాము.

ఈ ఆధునిక కాలములలో, ముద్రించబడిన మాసపత్రికలు మరియు పుస్తకములను చదివే ప్రజల సంఖ్య తగ్గిపోవుచున్నది. ప్రతి ఒక్కరు ఆన్‌లైన్‌లో చదువుకొనడానికి కోరుకొనుచున్నారు. మా మాసపత్రిక ప్రతిధ్వనించు పిలుపును గత 40 మరియు 50 సంవత్సరములనుండి చదువుచున్న అనేకమంది ప్రజలు వృద్ధులు అగుచున్నారు. కొందరు మహిమలో ప్రవేశించారు మరియు కొందరు వృద్ధాశ్రమములలో నివసించుచున్నారు. గత కాలములో వారు మా పరిచర్యకొరకు ప్రార్థన చేసేవారు మరియు ఆర్థికముగా కూడ సహకరించేవారు. ఈ కారణములచేత మా మాసపత్రిక చదువరుల సంఖ్య దినదినము తగ్గిపోవుచున్నది. మీ కుటుంబ సభ్యుల యొక్క ఈ-మెయిల్ చిరునామాలను మరియు పోస్టల్ చిరునామాలను మాకు పంపించడము చేత మాకు సహాయము చేయగలరా? మేము వారికి మాసపత్రికలను ఉచితముగా పంపించగలము. మేము మీ కొరకు ప్రార్థన చేయుదము.

మా విన్నపములకు మమ్ములను ప్రోత్సహించు సమాధానమును మీ నుండి మేము ఎదురుచూస్తున్నాము.

మన ప్రభువు కృప మీతో ఉండునుగాక!

క్రీస్తుయేసునందు మీ సేవకులు

పాస్టర్. అలెక్స్ శ్యాంసన్ శ్యామ్
పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్

(+91) 98412 71858 / 98410 71858,
E.mail : sam@echoofhiscall.org

## దయచేసి గమనించండి: ప్రతిధ్వనించుపిలుపు చదువరులు

మా ప్రతిధ్వనించు పిలుపు యూట్యూబ్ 5 నిమిషముల వర్తమానములను తెల్లవారుజామున 2 గంటలనుండి తమిళ్, తెలుగు, ఇంగ్లీషు మరియు హిందీ బాషలలో ప్రతిదినము ప్రసారము చేయుచున్నాము. వర్తమానములను చూడటము ద్వార మీరు దేవుని కృపను పొందుకొనగలరు.

అంతేకాకుండ, నా మొబైల్ నంబర్స్‌ను మీమొబైల్ ఫోన్స్ నందు సేవ్ చేసుకొనుము (+91) 98410 71858, (+91) 98412 71858

పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్

1వ పేజి తరువాయి భాగము...

దేవుడు మనలో ప్రతిఒక్కరిని ఎంత సంక్లిష్టముగా నిర్మించాడు అనే విషయమును గురించి ఆలోచిస్తున్నప్పుడు, మన ఉనికి అనుకోకుండ జరిగినది కాదు అయితే దైవిక ప్రణాళికలో భాగము అని నేను గ్రహించాను. వారు అవసరములేనివారని లేక అనుకోకుండ వారి భూలోక సంబంధమైన తలిదండ్రుల ద్వార వచ్చారని ఒకరు విశ్వసించినప్పటికి, దేవుడు ప్రతి ఒక్కరిని ఎంతో జాగ్రత్తగా నిర్మించాడు, కీర్తనల గ్రంథములో చెప్పబడినట్టుగా 139:13 నా అంతరింద్రియములను నీవే కలుగజేసితివి నా తల్లి గర్భమందు నన్ను నిర్మించినవాడవు నీవే. కాబట్టి మనము ఎందుకు సృజించబడ్డామో ఆ ఉద్దేశమును తెలుసుకొని దానిని నెరవేర్చవలసిన బాధ్యత మనమీద ఉన్నది, మన విశ్వాసమునకు కర్తయు మరియు దానిని కొనసాగించువాడైన యేసు సహాయముతో మనము దీనిని నెరవేర్చాలి.

దేవుడు తన గుణమును ఆధారము చేసుకొని మనకు తన పిలుపుతో కృపావరములను అనుగ్రహిస్తాడు అంతేగాని మన యోగ్యతను బట్టి కాదు. అయినప్పటికి, ఈ మార్గమునుండి దారితప్పి పోవుట చాలా సులువు, అనేకమార్లు అస్పష్టముగా, ఉద్దేశించబడిన మన మార్గమునుండి దూరముగా ఉన్నట్లు మనకుగా మనము కనుగొనేంతవరకు. మన ప్రేమ గల రక్షకుని చెంతకు చేరే మార్గమునకు మనలను తిరిగి నడిపించు పరిశుద్ధాత్ముడు ఎల్లప్పుడు ఉన్నాడు అనే విషయము కృతజ్ఞతలు చెల్లించు విషయము.

దేవుని ఉద్దేశమునుండి మనలను దారి తప్పించు కొన్ని సాధారణ మెట్లను ఉదాహరణగా ఇశ్రాయేలీయుల మొదటి రాజైన సౌలు జీవితమును ఉపయోగించి అన్వేషిద్దాము.

సౌలు: ప్రారంభము ప్రాముఖ్యము కాదు, అయితే ముగింపు!

ఇశ్రాయేలు ప్రజలు రాజు కావాలని కోరుకున్నప్పుడు, వారు రాజుల రాజును వారి నాయకుడిగా తిరస్కరించారు, అయినను దేవుడు వారి కోరికను అంగీకరించాడు. కీషు కుమారుడైన సౌలు, బెన్యామీను గోత్రము నుండి సంపదకలిగినవాడు మరియు ప్రాముఖ్యమైన వాడు, మొదటి రాజుగా అభిషేకించబడ్డాడు. సౌలు రాజుగా ఉండటానికి లోకపరముగా అన్ని అర్హతలు కలిగినవాడు. దేశములో అందరికంటే ఎక్కువ ఎత్తు కలిగినవాడు అని లేఖనము తెలియజేస్తుంది. అతడు భుజములు మొదలుకొని పైకి ఇతరులకంటె ఎత్తుగలవాడు (1 సమూయేలు 9 : 2). కాబట్టి ఈ ఏర్పరచబడిన, అభిషేకించబడిన మరియు తలాంతులు కలిగిన వ్యక్తి బాధకరమైన ముగింపును కలిగియుండుటకు ఏది నడిపించినది?

### మొదటి తప్పుడు అడుగు

### గర్వము!

రాజుగా ఉండుటకు దేవుడు అతనిని పిలిచినప్పుడు సౌలు ధైర్యము లేకుండ ఉండెను. అతడు ఈ విధముగా కూడ తెలియజేశాడు, అందుకు సౌలు-నేను బెన్యామీనీయుడను కానా? నా గోత్రము ఇశ్రాయేలీయుల గోత్రములలో స్వల్పమైనదికాదా? నా యింటివారు బెన్యామీను గోత్రపు ఇంటివారందరిలో అల్పులు కారా? నాతో ఈలాగున ఎందుకు పలుకుచున్నావు? అనెను! (1 సమూయేలు 9:21). అభిషేకించబడటానికి బదులుగా, అతడు సిగ్గుపడి దాగుకొనుటకు ప్రయత్నించెను (1 సమూయేలు 10:22). ఎక్కడైతే ఆయన కృప మనలను కాపాడలేదో అక్కడికి దేవుడు మనలను పిలువడు అని మనము ఖచ్చితముగా జ్ఞాపకము ఉంచుకోవాలి. ఇశ్రాయేలీయులకు మొదటి రాజుగా ఉండటానికి ఆయన కృప చాలినంతగా ఉండెను.

అతని ప్రారంభములు వినయపూర్వకమైన కారణముచేత, దేవుడు అతనిని ఆశీర్వదించాడు. ఏది ఏమైనా, అతడు విజయమును రుచిచూచిన తరువాత మరియు విజయము తరువాత విజయమును పొందుకున్న తరువాత తదుపరి కీర్తి మరియు ప్రశంసలు మనలో అనేకులు ఎదుర్కొనే విధముగా అతనికి గ్రుడ్డితనము కలుగజేశాయి.

1వ సమూయేలు 15వ అధ్యాయములో, మనకు తెలిసిన వాక్యభాగమును మనము చూస్తాము ఆ వాక్య భాగములో దేవుడు అమాలేకీయులలో ఎవరిని వదలకుండ అనగా స్త్రీలు మరియు పిల్లలను కూడ పూర్తిగా నాశనము చేయుమని సౌలుకు ఆజ్ఞాపించాడు. ప్రస్తుతము దానిని మనము చూచినప్పుడు, అది మనకు క్రూరముగా కనిపిస్తుంది మరియు దేవుని క్రూరుడిగా మరియు ప్రతీకారము తీర్చుకొనేవాడిగా చిత్రీకరిస్తుంది. ఏది ఏమైనా, ఇశ్రాయేలీయుల చరిత్రను చూచినప్పుడు, అమాలేకీయులు చిత్రహింసలుపెట్టారు, దాడిచేశారు, అలసిపోయిన మరియు దుర్బలమైన ఇశ్రాయేలీయులను నాశనము చేయుటకు వెదకారు.

జాగ్రత్త!

జెకర్యా 2 : 8వ అధ్యాయములో బైబిల్ మనకు తెలియజేయునదేమనగా- మిమ్మును ముట్టినవాడు తన కనుగుడ్డును ముట్టినవాడు.

ఎవరినైతే ప్రతిష్ఠాత్మకమైన స్వాస్థ్యముగా ఎంచుకున్నాడో, వారిపట్ల అమాలేకీయులు తప్పుగా ప్రవర్తించినప్పుడు దేవుడు అసంతృప్తి చెందాడు మరియు వారిపట్ల ప్రతీకారము తీర్చుకొనుటకు వెదకాడు. మనకు బదులుగా మన యుద్ధములలో పోరాడు దేవుడిని మనము కలిగియున్నాము అని జ్ఞాపకము ఉంచుకొనుట చాలా ప్రాముఖ్యము. ఏది ఏమైనా, సౌలు కథలో, వ్యత్యాసముతో కూడిన స్పందనను మనము చూస్తాము. సౌలు చేసిన కార్యాలను సమూయేలు సరిదిద్దినప్పుడు, సౌలు వెంటనే ఒప్పుకొని మరియు మారుమనస్సు పొందియుండాల్సినది. బదులుగా, సౌలు సమూయేలుతో-నా జనుల పెద్దల-యెదుటను ఇశ్రాయేలీయుల యెదుటను నన్ను ఘనపరచిన యెహోవాకు మ్రొక్కుటకై నేను పోగా నాతో కూడ తిరిగి రమ్మని అతనిని వేడుకొనెను (1 సమూయేలు 15.30). సౌలు వినయము నుండి గర్వమునకు తన వైఖరిలో మార్పు చెందాడని ఇది మనకు తెలియజేస్తుంది. తనను తాను ఘనపరచుకొనుటకు జయసూచకమైన శిలను నిలిపాడు అని మనము వాక్యభాగములో చూస్తాము (1 సమూయేలు 15:12).

సఫలత మరియు విజయము మన మనస్సు మరియు వైఖరి మార్పుచెందునట్లు అనేకసార్లు మనలను నడిపిస్తాయి. వినయము కలిగిన వ్యక్తినుండి ఘనతను మరియు గుర్తింపును వెదకు మనిషిగా సౌలు మారడము గర్వము యొక్క అపాయములను మనకు తెలియజేస్తుంది.

గర్వము కలిగియున్నప్పుడు, దేవుడు తన సన్నిధిని మన జీవితాలలో నుండి తీసివేస్తాడు మరియు మనకు విరోధి అవుతాడు (యెషయా 63.10). యాకోబు 4:6 దేవుడు అహంకారులను ఎదిరించి దీనులకు కృపను అనుగ్రహించును. ఇది మన స్వంత మాటలు మరియు క్రియలను పరీక్షించుకొనుటకు మెలకువతో కూడిన హెచ్చరికయై ఉన్నది. నా ఇల్లు, నా జీవితము, లేక నాకు బాగా తెలుసు అనే మాటలతో ఎన్నిసార్లు మన యజ-మానత్వపు అధికారమును మరియు జ్ఞానమును చూపి-స్తాము? మనము బయటకు వినయమును కనబరచి-నప్పటికి, మన నిజ స్వభావము మన గర్వము ఎక్కడ సవాలు చేయబడినదో బయటపడుతుంది. నేను ఎవరో మీకు తెలుసా? లేక ఈ విధముగా నాతో మాట్లాడుటకు మీకు ఎంత ధైర్యము? అను ఈ మాటలు మన ప్రాముఖ్యతను మనము చూపిస్తున్నామని తెలియజేస్తున్నాయి మరియు ఊహించని విధముగా మన నిజస్థితి బయలుపరచబడుతుంది.

ఈ హెచ్చరిక కథ గర్వము యొక్క పతనమునకు వ్యతిరేకముగా మనలను మనము కాపాడుకొనుటకు ప్రత్యేకముగా మన మనస్సాక్షి బెదరించబడినప్పుడు జ్ఞాపకము చేస్తుంది. వ్యక్తుల ద్వార చెప్పబడుట లేక విశ్వాసమును బయలుపరచు వారి మనస్సులలో నేను ఎవరో మీకు తెలుసా అను మాటలు ప్రతిధ్వనించినప్పుడు ఈ కథ గర్వము యొక్క కృత్రిమమునకు వ్యతిరేకముగా హెచ్చరించుటకు సహాయము చేస్తుంది.

## 2వ తప్పుడు అడుగు

### మనలను మనమే మోసపుచ్చుకొనుట!

తనను తాను మోసపరచుకొను వ్యక్తి ఎవరనగా :

1. నిజముగా వారు ఏమైతే కాదో దానిని అవుననునట్లుగా విశ్వసించుట
2. వారు కలిగియున్న దానికంటే వారు ఎక్కువ కలిగియున్నట్లుగా ఆలోచించుదురు.
3. వారు వాస్తవమునకు జీవించని స్థితిని జీవించుచున్నట్లుగా చూపించుటకు కోరు-కొందురు, వాస్తవముగా తమను తాము చూపించుకొనుటకు ఇష్టపడరు.

ఇప్పుడు, బైబిల్ ఏమి సెలవిచ్చుచున్నదో మనము అన్వేషిద్దాము :

గర్వింపక భయపడుము ( రోమా 11 : 20).

...... తరువాయి భాగము 6వ పేజీలో


# రెసిడెన్షియల్ బైబిల్ కోర్సు

## నెహెమ్యా బైబిల్ కళాశాల, చెన్నై

ECHO OF HIS CALL 1969-2019 GOLDEN JUBILEE REACHING NATIONS

మీడియమ్: హిందీ

Recognised by International Christian Leaders & Senior Pastors for the past 54 years

అర్హత: 10వ తరగతి మరియు దానిపైన అడ్మిషన్‌కొరకు త్వరపడండి!

డిప్లమో ఇన్ థియాలజీ : రెండు సంవత్సరములు

**Contact : The Chairman, Nehemiah Bible College.**

10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA.

Phone : (+91-44) 2852 8282, Cell : (+91) 98410 71852 / 95661 31858

E.mail : sam@echoofhiscall.org / Website : www.echoofhiscall.org

✶ ONLINE CLASSES ARE AVAILABLE ✶

GREAT COMMISSION PARTNERS
ECHO OF HIS CALL MINISTRIES
SINCE 1969

# యేసుక్రీస్తు యొక్క గొప్ప ఆజ్ఞను గైకొనుటలో పాలిభాగస్తులు

భరించుటకు (గలతీ 6:2), పాలుపొందుట (రోమా 12:13) మరియు ప్రజ్వలింప చేయుట (2తిమోతి 1:6)

ప్రార్థనా మనవులు

**జూలై 19 2024నుండి 18 2024 ఆగష్టువరకు**

(ఈ భాగమును బయటకు తీసుకొని, దానిని మడిచి మీ పరిశుద్ధ గ్రంథములో పెట్టుకొని ఎడతెగక ప్రార్థించండి)

## ✝ వీటివిషయమై దేవుని స్తుతించుడి.....

జూన్ 19. 1969వ సంవత్సరమునుండి మాసపత్రిక పరిచర్యకు మా సమర్పణ పట్ల ఆయన ఆశీర్వాదములనుబట్టి.

జూలై 19. మా ఉపసంపాదకులందరిని మరియు వారి కుటుంబ సభ్యులందరిని ఆశీర్వదించినందుకు.

జూలై 20. 1969 నుండి మాసపత్రిక పరిచర్య విషయములో మా సమర్పణ పట్ల ఆయన సమృద్ధికరమైన ఆశీర్వాదములను బట్టి

జూలై 21. మా ప్రధాన సంఘము మరియు శాఖ సంఘముల సీనియర్ సభ్యులు మరియు మా కాపరులను ఆశీర్వదించినందుకు.

జూలై 22. మా సువార్త ముద్రణా యంత్రము మరియు నిరంతర కార్యములు మరియు ప్రభావవంతమైన పనివారిని ఆశీర్వదించినందుకు.

జూలై 23. బాలాజీనగర్, సంతోషపురమ్ మరియు వేలచెరిలయందు మా ఆదివారపు కార్యక్రమములలో నూతన విశ్వాసులను బట్టి

జూలై 24. యౌవనస్థుల మరియు చిన్న పిల్లల పరిచర్య కొరకు మా గ్లోబల్ విజన్‌ను ఆశీర్వదించినందుకు.

జూలై 25. నెహెమ్యా బైబిల్ కళాశాల మరియు సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాలలకు 2023-2024వ అకాడమిక్ సంవత్సరమునకుగాను అడ్మిషన్లను ఆశీర్వదించినందుకు

జూలై 26. మిషన్ పనివారినుండి గొప్ప సమర్పణను బట్టి

జూలై 27. మా రెసిడెన్షియల్ మరియు సాయంకాల నెహెమ్యా బైబిల్ కళాశాల కోర్సులకు నూతన విధ్యార్థులను పొందుటకు కృపతో మాకు సహాయము చేసినందుకు.

జూలై 28. చేరని ప్రజలకు చేరుటకు మా యూట్యూబ్ పరిచర్యయొక్క 5 నిమిషముల వర్తమానమును ఆశీర్వదించినందుకు.

జూలై 29. సువార్త అందని ప్రదేశములకు సువార్తను తీసుకొని వెళ్లుటకు దేవుడు మమ్ములను ఆశీర్వదించినందుకు.

జూలై 30. మా ప్రార్థనా భాగస్వాములు, సబ్‌స్క్రైబింగ్ భాగస్వాములు, విశ్వాస భాగస్వాములు, జీవిత భాగస్వాములు మరియు గ్రేట్ కమీషన్ భాగస్వాములు మరియు వారి కుటుంబముల పట్ల ఆయన కృపను బట్టి

జూలై 31. మా సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల, నెహెమ్యా బైబిల్ కళాశాల మరియు వేదాంత కరస్పాండెన్స్ కోర్సు అన్ని కార్యక్రమములను బట్టి

ఆగష్టు 01. అధిక సంఖ్యలో నూతన విశ్వాసులతో మా సంఘములను నింపుచున్నందుకు.

ఆగష్టు 02. మా సంఘములయొక్క పాస్టర్లు మరియు వాలంటర్లీను బట్టి.

ఆగష్టు 03. మా సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల అధిక సమర్పణ కలిగిన ఉపాధ్యాయులను మరియు ప్రిన్సిపాల్‌ను కలిగియుండు-నట్లు ఆశీర్వదించినందుకు.

## ✝ వీటి కొరకు ప్రార్థించుము.....

ఆగష్టు 04. మా సీనియర్ పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ మరియు అతని కుటుంబ సభ్యులను సమస్త చెడు ప్రభావములనుండి కాపాడునట్లు

ఆగష్టు 05. ప్రపంచములోని ప్రజలందరి అక్కఱకొరకు

ఆగష్టు 06. మా పరిచర్య యొక్క ఆర్థిక అక్కఱలు తీర్చబడునట్లు

ఆగష్టు 07. మా ఉద్యోగులు మంచి ఆరోగ్యము మరియు వారి కుటుంబ సభ్యుల యొక్క మంచి ఆరోగ్యము కొరకు

ఆగష్టు 08. ప్రపంచములో నెలకొన్న ఆర్థిక మాంద్యము నిలిపివేయబడునట్లు

ఆగష్టు 09. మీడియా పరిచర్య ప్రతిరోజు తెల్లవారు జామున 2 గంటలకు యూట్యూబ్‌లో 5 నిమిషముల వర్తమానమును ప్రసారము చేస్తుంది.

ఆగష్టు 10. మా ప్రతిధ్వనించు పిలుపు పరిచర్యలు ఈ రోజు 56వ సంవత్సరములోనికి అడుగుపెట్టుచున్నందుకు

ఆగష్టు 11. దేవుని పిల్లలపై ఆత్మ సంబంధమైన మరియు లోక సంబంధమైన ఆశీర్వాదముల కొరకు

ఆగష్టు 12. విరామ బైబిల్ పాఠశాలనందు యేసుక్రీస్తు ప్రేమచేత వందలమంది పిల్లలు తాకబడ్డారు మరియు వారు ప్రభువునందు నిలిచి మా సంఘమునకు క్రమముగా వచ్చులాగున

ఆగష్టు 13. మిషనరీలకు మరియు దేవుని సేవకులకు వ్యతిరేకముగా హింస నిలిచిపోవునట్లు

ఆగష్టు 14. మరొకసారి దేవుని కృప ప్రజలమీద కుమ్మరింపబడునట్లు

ఆగష్టు 15. కుటుంబములు వేరగునట్లు సాతాను క్రియలు లయపరచ-బడునట్లు

ఆగష్టు 16. మరణకరమైన వ్యాధులు మరియు నిరాశలచేత గురియైన ప్రజలు విడుదల పొందునట్లు

ఆగష్టు 17. ఈ నెలలోని ఆర్థిక అక్కఱన్నియు తీర్చబడునట్లు

ఆగష్టు 18. ప్రపంచమంతట నిర్వహించిన విరామ బైబిల్ పాఠశాల ద్వార రక్షింపబడిన పిల్లలు మరియు యౌవనుల కొరకు.

4వ పేజి తరువాయి భాగము

తన్ను తాను ఎంచుకొనతగిన దానికంటె ఎక్కువగా ఎంచుకొనినవాడు తన్ను తాను మెసపరచుకుంటారు ( రోమా 12 : 3).

గర్వము తన్ను తాను మోసపరచుకొనునట్లు చేయును ( ఓబద్యా 1 : 3).

ఈ పద్ధతి సౌలు జీవితములో స్పష్టముగా కనిపిస్తుంది, అతని గర్వము అతనికి గ్రుడ్డితనము కలుగజేసినది మరియు అతనిని మోసము చేసినది, తనను తాను మోసముచేసుకొనునట్లు నడిపించినది.

మనము ఏ విధముగా పతనము చెందుదుము మరియు మనలను మనము మోసపరచుకొను ఉచ్చులో పడ్డప్పుడు ఏమవుతుంది.

## (ఎ) దేవునికి పూర్తిగా విధేయత చూపుటకు అయిష్టతను కనబరచుట

ఉదాహరణకు, దేవుడు అమాలేకీయులను సర్వ నాశనము చేయుమని ఆజ్ఞాపించాడు, నీవు పోయి బొత్తిగా పాడుచేయుము. (1 సమూయేలు 15:2). ఏది ఏమైనా, మంచివాటిని నిర్మూలము చేయక ఉంచుకొనుటకు నిర్ణయము తీసుకొనుటచేత సౌలు తనను తాను మోసపుచ్చుకున్నాడు (1 సమూయేలు 15:9). మంచివాటిని నిర్మూలము చేయకుండ ఉంచుకొను వాటి విషయములో తనకు తానే నిర్ణయము తీసుకున్నాడు అందుచేత తన పనులను తానే సమర్థించుకోవడము చేత తనను తానే మోసపరచుకొన్నాడు. సౌలు నేను ప్రభువు ఆజ్ఞను గైకొన్నాను అని కూడ చెప్పాడు (1 సమూయేలు 15:13). దేవుడు ఇచ్చిన ఆజ్ఞలనుండి తప్పిపోయినప్పటికి తాను ఆ విధముగా భావించాడు.



*Samuel reprimands Saul for disobeying God's Command*

అనేకసార్లు, సౌలువలె, మనము కూడ మన పనులు దేవుని చిత్తముతో సరిపోతాయని విశ్వసించి మోసపోదుము, వాస్తవానికి అవి ఆయన చిత్తమునకు సరిపోవు. దేవుని చిత్తానుసారముగా చేయబడిన పనులే ఆయనకు సంతోషమును కలుగజేస్తాయి, అయితే మనలను మనము మోసపరచుకోవడము మన తీర్పును కమ్మివేస్తుంది.

## (బి) తన తప్పును అంగీకరించుటకు అయిష్టపడుట!



*Saul tries to justify disobedience in a spiritual way*

గర్వము మరియు తనను తాను మోసపరచుకొనుట అనునవి అతని కన్నులకు గ్రుడ్డితనము కలుగజేశాయి, అతని హృదయమును మందగింపజేశాయి, అతని చెవులను వినకుండునట్లు చేశాయి ఈ విధముగా దేవుని స్వరమును వినకుండ ఆపివేశాయి. అతడు ప్రజలను నిందించుచు ఈలాగున చెప్పాడు- గొఱ్ఱెలలో మరియు ఎద్దులలో మంచివాటిని దేవునికి బలిగా అర్పించుటకు ప్రజలు వాటిని చంపలేదు నేను కాదు. సౌలు తన అవిధేయతను ఆత్మీయతకు మార్చుకొనుటకు ప్రయత్నించుచున్నాడు. ఇందుకోసమే దేవుడు బలులు అర్పించుటకంటే మాట వినుట శ్రేష్ఠమని సెలవిచ్చాడు. తనను తాను మోసపరచుకొనుట అను క్రియ బాధ్యతను తీసుకొనుటకు బదులుగా తన తప్పులకు ఇతరులను నిందించుటకు నడిపిస్తుంది.

## (సి) తనను తాను తగ్గించుకొనుటకు ఇష్టపడకపోవుట!

సౌలు తన గర్వము విషయములో తారా స్థాయిలో నిలిచిపోయాడు

* సౌలు తనకొరకు జయసూచకమైన శిలను నిర్మించుకున్నాడు
* సమూయేలు తనను ఘనపరచాలని నొక్కి-చెప్పాడు
* దేవుని గుర్తింపు కన్న ప్రజల గుర్తింపును అతడు వెదకాడు
* దేవుని యెదుట తనను తాను తగ్గించుకొనుటకు మరియు క్షమాపణ వెదకుటకు బదులుగా, తన ప్రజల మధ్య తనను తాను హెచ్చించుకొనుటకు తాను కోరుకొన్నాడు.

ముందుగా చెప్పిన ప్రకారముగా, మన క్రియలన్నిటికి ఫలితము ఉంటుంది.

తరువాయి భాగము 8వ పేజిలో


# RESIDENTIAL BIBLE COURSE
## NEHEMIAH BIBLE COLLEGE, Chennai.

ECHO OF HIS CALL 1969-2019 GOLDEN JUBILEE REACHING NATIONS

మీడియమ్: తమిళ్

Recognised by International Christian Leaders & Senior Pastors for the past 54 years

అర్హత: 10వ తరగతి మరియు దానిపైన అడ్మిషన్‌కొరకు త్వరపడండి!

డిప్లమో ఇన్ థియాలజీ : రెండు సంవత్సరములు

**Contact : The Chairman, Nehemiah Bible College.**

10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA.
Phone : (+91-44) 2852 8282, Cell : (+91) 98410 71852 / 95661 31858
E.mail : sam@echoofhiscall.org / Website : www.echoofhiscall.org

## MAIN CHURCH PROGRAMMES

1. Prayer Service : 24 hours
2. **ECHO OF HIS CALL** - Monthly Magazines :English, Tamil, Malayalam, Telugu, Hindi, Kannada, Marathi, Gujarati, Bengali, Odiya, Nepali, Assamese, Punjabi, Urdu, Sinhala & Afrikan.
3. **BIBLECOR -** Basic Bible Courses (English, Tamil & Hindi)
4. Theological Correspondence Courses: English & Tamil
5. Nehemiah Bible Colleges (Chepauk, Santhoshapuram & Velachery)
6. Great Commission Partners (Network of Pastors)
7. Training Programmes – Seminars & Retreats
8. Crusades
9. Literature Distribution and Follow Up
10. Gospel Printing Press - Publications
11. St. Paul's Matriculation School - Village English High School
12. Sunday Schools (Chepauk) : 10.30 a.m. Sunday & (Velachery, Balaji Nagar & Santhoshapuram) 3.00 p.m. Sunday
13. **Early Morning Service : 5.30 a.m. Sunday**
14. **Preliminy Service : 8.00 a.m. Sunday**
15. **Tamil Service : 8.30 a.m. Sunday**
16. **Youth Meeting : 11.00 a.m. Sunday**
17. **Fellowship Lunch : 1.00 p.m. Sunday**
18. **Hindi Service : 4.00 p.m. Sunday**
19. **Telugu Service : 5.00 p.m. Sunday**
20. **English & Hindi Service : 6.00 p.m. Sunday**
21. Feedback Time : 7.30 p.m. Sunday
22. Women's Prayer : 5.30 p.m. Wednesday
23. Men's Prayer : 7.00 p.m. Friday
24. Discipleship Meeting : 6.00 p.m. Saturday
25. House Meetings : 6.30 p.m. Tuesday & Thursday
26. Special Holy Communion : 6.00 a.m. 1st day of each month
27. Ministers' Meeting : 6.00 p.m. First Saturday
28. Parents' Prayer : 4.00 p.m. First Sunday
29. Night Prayer : 9.30 p.m. Third Friday
30. Fasting Prayer : 9:30 a.m. Second Saturday
31. Holy Communion : Second Sunday Services
32. Youth / Kid Prayer : 10.00 p.m. daily (over phone)
33. Staff Devotion : 9.00 a.m. daily
34. Office : 9.00 a.m. to 9.00 p.m. (except Sundays)

## ప్రతిధ్వనించు పిలుపు యొక్క పోస్టల్ కోర్సులు

**భారతదేశములో ఉన్న అభ్యర్థులకు మాత్రమే**

### 1. బైబిల్‌కోర్

నూతనక్రైస్తవులకు మరియు క్రైస్తవేతరులకు పరిశుద్ధగ్రంథ సత్యములు అనే ప్రాథమిక సత్యములు అను దానిమీద వేము పోస్టల్ కోర్సును సమర్పించుచున్నాము. ఇంగ్లీషులో-57 పేజీలు, హింది-76 పేజీలు మరియు తమిళములో 96 పేజీలు కలవు. మీ కొరకు నూతన జీవము అనే టైటిల్ కలిగిన కోర్సు పుస్తకమును మీరు పొందుకుందురు. ఈ కోర్సు పూర్తయిన తరువాత, మీకం సర్టిఫికెట్ ఇవ్వబడుతుంది. ఖచ్చితమైన ఫీజు అంటు ఏమి లేదు. మీరు ఆశీర్వదించబడుదురు!

### 2. వేదాంత దూరవిద్య

అడ్వాన్స్‌డ్ దూర విద్య వేదాంత కరస్పాండెన్స్ కోర్సుగా పిలువబడి అందుబాటులో ఉన్నది. ఇది ఇంగ్లీషులో -537 పేజీలు మరియు తమిళములో -652 పేజీలు కలిగియున్నది. ఈ కోర్సు పాస్టర్లకు, సువార్తికులకు, క్రైస్తవ నాయకులకు మరియు సామాన్య ప్రజలకు అనగా దేవుని పరిచర్య చేయుటకు ఎవరైతే ఆశకలిగియున్నారో వారికి అందుబాటులో ఉన్నది! ఈ కోర్సునకుగాను 1,000 రూపాయలు తీసుకొనబడును. 149 అధ్యాయములతో 7 పుస్తకములు సరఫరా చేయబడతాయి. సర్టిఫికెట్ ఇన్ మినిస్ట్రీ అవార్డుగా ఇవ్వబడుతుంది. దేవుడు మిమ్ములను ఆశీర్వదించునుగాక!

మరిన్ని వివరములకు, మాకు వ్రాయండి.

**The Chairman, Nehemiah Bible College,**
Echo of His Call, Post Box 2957
CHEPAUK, CHENNAI - 600 005.
Ph.: (044) 2852 8282, 2852 9293, 2854 7766,
Cell : 98410 71852, 95661 31858
E.mail : biblecor@yahoo.co.in

## ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రికను ఉచితముగా పొందు ఒక మంచి అవకాశము

మీ స్నేహితులు మరియు బంధువుల చిరునామాలను మీరు మాకు పోస్టు, ఉత్తరము, ఈ- మెయిల్, వాట్సాప్ లేక ఫోన్ ద్వార పంపగలిగినట్లయితే, మేము వారికి ఉచితముగా ప్రతినెల ప్రతిధ్వనించు పిలుపు మాస పత్రికను పంపిస్తాము.

## పన్ను మినహాయింపు

పేద మరియు అనాద పిల్లలకు ఉచిత విద్యనందించుటకు, విధవరాండ్రకు, ఎటువంటి ఆధారంలేని అనేకమందికి ఆహారము, దుస్తులు మరియు నివాసంవంటి కనీస వసతులను అందించుచున్న మా ప్రేమపూర్వక పరిచర్యలో మీరును పాలుపంచుకోవచ్చు. ఈ పనిలో మాకు సహాయపడుటకుగాను మాకు విరాళాలు పంపదలచిన వ్యక్తి లేక సంస్థకు 80జి ఆదాయపు పన్ను చట్టంక్రింద పన్నుమినహాయింపు లభిస్తుంది. మీరు పంపిన విరాళాలకు అధికారిక రశీదు అందజేయబడుతుంది. **"ECHO OF HIS CALL EDUCATIONAL TRUST"** అను పేరుతో డి.డి. లేదా చెక్కును పంపగలరు.

| | | |
|---|---|---|
| Account Name | : | ECHO OF HIS CALL EDUCATIONAL TRUST |
| Account Number | : | 1023 2923 805 |
| Bank Name | : | STATE BANK OF INDIA |
| Branch | : | TRIPLICANE, CHENNAI - 600 005 |
| IFSC Code | : | SBIN 0000249 |
| SWIFT Code | : | SBI NIN BB 455 |



# దీన స్థితి నుండి ఉన్నత స్థితిలోనికి
# PIT TO PALACE

(పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారి జీవిత అనుభవములు)

**చదువువాడు గ్రహించును గాక (మత్తయి 24:15)**

## దేవుడు మన చిన్న ప్రయత్నములను ఘనపరచును!

*యెహోవాకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుడి-మనము దీనదశలో ఉన్నప్పుడు ఆయన మనలను జ్ఞాపకము చేసికొనెను ఆయన కృప నిరంతరముండును (కీర్తనలు 136:1 మరియు 23).*

నా పరిచర్య జీవిత ప్రారంభమునుండి, దేవుడు ఎంతవరకైనా వెళ్లుటకు మరియు  ఆయన రాజ్య విస్తరణ కొరకు దేవుని మహిమపరచుటకు ఏ సవాలునైన తీసుకొనుటకు, వెంటనే ఎటువంటి బహుమానమును ఆశించకుండ ముందుకు వెళ్ల మనస్సును దేవుడు నాకు ఇచ్చాడు. 1976వ సంవత్సరమునుండి 1986వ సంవత్సరము వరకు, నా ప్రభుత్వ కార్యాలయము నుండి సెలవును తీసుకొనే అలవాటును కలిగియుండి ఆ సమయములో సువార్త యాత్రలు మరియు నా స్వంత ధనముచేత భారతదేశములోని వేరు వేరు ప్రాంతములలో చిన్న క్రూసేడులను ఏర్పాటుచేసి వాటిచేత సువార్త ప్రకటించు అలవాటును కలిగియుంటిని.

నాతో పాటు నా ఆత్మీయ స్నేహితులను అనేక ప్రదేశములకు కనీసము ఒక నెల లేక రెండు నెలలు తీసుకొని వెళ్లి సువార్త అందని ప్రదేశములలో యేసుక్రీస్తు యొక్క సువార్తచేత వేలమంది ప్రజల జీవితములను తాకుటకు ప్రభువు నాకు సహాయము చేశాడు. అనేక సమయములలో, నా ఆర్థిక అక్కఅన్నిటిని కొరకు నేను దేవుని మీద ఆధారపడవలసి యుండెను, నేను నా కొరకు మరియు నా సహకారులకొరకు రైలు టికెట్లు, బస్సు టికెట్లు, విశ్రాంతి గదులను తీసుకొనుటకొరకు ఆయన మీద ఆధారపడి జీవించాను. దేవుడు నాకు ఆశ్చర్యరీతిలో సహాయము చేశాడు.

ఈ పరిచర్య ద్వారా, దేవుడు చెంగల్‌పేట్ జిల్లాలోని అనేక మారుమూల ప్రాంతములను, విల్లూపురమ్ జిల్లా, మధురై జిల్లా, ట్రిచి జిల్లా మరియు కన్యాకుమారి జిల్లా, కొడైకెనాల్, ఊటకముండ్, త్రివేంద్రమ్, పీలమేడు, ఇడుక్కి, వండి పెరియార్, విజయవాడ, బెంగళూరు, మైసూరు మొదలగు ప్రాంతములను దర్శించుటకు దేవుడు నాకు సహాయము చేశాడు. మా సంగీత సాధనములను మరియు సువార్త కరపత్రములను ఒక స్థలమునుండి మరొక స్థలమునకు బస్సులు మరియు రైళ్ళలో తీసుకొని వెళ్ల విషయములో నేను ఎన్నో రకములైన శారీరక సమస్యలను అనుభవించాను. ఆర్థిక ఇబ్బందులు ఉన్న కారణముచేత, పరిచర్య కొరకు వాహనమును కలిగియుండాలనే ఆలోచన కూడ నేను కలిగియుండలేదు. అయితే దేవుడు నా వైఖరిని చూస్తు ఉండెను మరియు నా సాక్ష్యములను వినుచుండెను. మీరు చేసిన కార్యమును, మీరు పరిశుద్ధులకు ఉపచారముచేసి యింకను ఉపచారము చేయుచుండుటచేత తన నామమును బట్టి చూపిన ప్రేమను మరచుటకు, దేవుడు అన్యాయస్థుడు కాడు (హెబ్రీ....6 : 10).

తరువాత నేను కనుగొన్న దేమనగా దేవుడు నా సహకారులందరిని ఆశీర్వదించి వారిని ఉన్నత స్థలములకు లేవనెత్తాడు మరియు నేటికి కూడ తన ద్రాక్షా-తోటలో వారిని బలముగా నిరంతరము ఉపయోగించుకొనుచున్నాడు.

ఆయన నన్ను కూడ అధునాతన సాధనము, కార్లు, వ్యాన్లు మరియు ఆసక్తికరమైన పనివారితో మరియు అన్ని సౌకర్యములతో ఆశీర్వదించాడు మరియు భారతదేశములోని రక్షణపొందని ప్రజలకు అత్యధికముగా సువార్త ప్రకటించుటకొరకు నన్ను బలపరచుచున్నాడు. అంతేకాకుండ దేవుడు నన్ను ఘనపరచాడు, ప్రపంచములోని అనేక దేశములకు నన్ను తీసుకొని వెళ్లాడు మరియు మంచి స్నేహితులలో నన్ను ఆశీర్వదించాడు.

అదే దేవుడు ఇంకను సజీవముగా ఉన్నాడు. వెంటనే కలుగు బహుమాన-ములను, ఉన్నత స్థానములను మరియు తప్పుడు ఆలోచనలు అనే వాటిని ఆశించకుండ ఆయనను సేవించుటకు ముందుకు వచ్చుటకు ఇష్టపడు వ్యక్తుల కొరకు ఆయన ఎదురుచూచుచున్నాడు. నీ ఆహారమును నీళ్లమీద వేయుము చాలా దినములైన తరువాత అది నీకు కనబడును ప్రసంగి 11 : 1 ఆయన ఎవనికిని అచ్చియుండలేదు.

దేవుని రాజ్యము కొరకు ఏదో ఒకటి చేయుటకు మనము కోరికను కలిగియున్నట్లయితే, మనము దానిని వెంటనే చేయాలి, గాలిని చూడకుండ మరియు మేఘములను గమనించకుండ చేయవలెయునని నేను వ్యక్తిగతముగా నేర్చుకున్నాను. గాలిని గురుతు పట్టువాడు విత్తడు, మేఘములను కనిపెట్టువాడు కోయడు (ప్రసంగి 11:4). లోకము మరియు లోక ప్రజలు నీతో నిలుచుదురు.

నేటి దినములలో, మన ప్రజలు వారి ఆరోగ్యము, ధనము మరియు తలాంతులను దేవుని రాజ్య విస్తరణకొరకు ఖర్చు పెట్టడము లేదు, బదులుగా అతిత్వరలో వారు ఉన్నత స్థానములకు లేవనెత్తబడాలని మరియు బహుమానములను పొందుకోవాలని ఆశించుచున్నారు. ప్రియమైన స్నేహితుడా, యేసుక్రీస్తు సువార్త కారణముచేత నేను నిజముగా ఆశీర్వదించబడ్డాను. ఆయన మిమ్ములను కూడ నిజముగా ఆశీర్వదించగలడు. యేసుక్రీస్తు కొరకు ఏదో ఒకటి చేయుటకు మీరు ముందుకు రాగలరా ఇప్పుడు? మీరు మీ సిలువను ఎత్తికొని ఆయనను వెంబడించగలరా? ఆయన మహిమగల సువార్తను ప్రజలకు చేర్చుటకు నిజముగా ఆసక్తి మరియు ఇష్టము ఉన్నటువంటి ప్రజలకొరకు దేవుడు వెదకుచున్నాడు. ఏ విధముచేతనైనను కొందరిని రక్షింపవలెనని అందరికి అన్ని విధముల వాడనైయున్నాడు 1 కొరింథీ... 9:22.

మీరు ఈ మాటలు చదివినప్పుడు, దేవుడు మీ కొరకు ప్రత్యేకమైన ప్రణాళిక కలిగియున్నాడు మీరు ఖచ్చితముగా తెలుసుకొనవలయును! లోక సంపద, ఆరోగ్యము, సంబంధము మరియు కీర్తి ఒకరోజు నిన్ను మోసము చేయును!! అయితే యేసుక్రీస్తు నిన్ను ఆదరించకుండ నిన్ను విడిచిపెట్టడు!!! యోహాను 14 : 18. ఈ రోజు నిర్ణయమును తీసుకొనుము. గొప్ప బహుమానము నీ కొరకు ఎదురుచూచుచున్నది!

*******

6వ పేజి తరువాయి భాగము...

అసంపూర్ణ విధేయత సంపూర్ణ అవిధేయతకు సమానము.

సౌలు తన క్రియల ద్వార దేవుడిని బాధపరచాడు.

దేవుడు వెంటనే అతనిని తిరస్కరించునట్లు ఇది చేసినది.

దేవుడు మరియు సమూయేలు అతనిని రాజుగా చేసినందుకు బాధపడ్డారు.

అతడు తన మార్గమును కోల్పోయి దేవుని చిత్తమునుండి తప్పిపోయాడు. మన జీవిత ఉద్దేశములనుండి దారి మళ్లి సౌలువలె మనలో ఎవరు జీవించకూడదని మనము ప్రార్థన చేద్దాము.

## మూడవ మరియు చివరి తప్పుడు అడుగు

## తిరుగుబాటు!

సౌలు యొక్క గర్వము తనను తాను మోసపరచుకొనడానికి అతనిని నడిపించినది, తప్పుడు గుర్తింపును ఆశించుటకు అతనిని నడిపించినది మరియు తిరుగబాటు మరియు వెడవొంచని స్వభావమును పెంపొందించుకొనునట్లు చేసినది. తిరుగుబాటు అవిధేయతకు మరియు మొండితనమునకు సమానపదము, మరియు అది ఫలితములను కలిగియుంటుంది. సామెతలు 29 : 1 ఈ విధముగా హెచ్చరిస్తుంది- ఎని3్నసార్లు గద్దించినను లోబడనివాడు మరి తిరుగులేకుండ హఠాత్తుగా నాశనమగును. అతని నాశనము అకస్మాత్తుగా అతనిమీదికి వస్తుంది.

సౌలు, తన తిరుగుబాటు స్వభావము నామీద మాత్రమే కాదు భవిష్యత్తు తరాలకు కూడ ప్రభావము చూపుతుందని తెలియక సమూయేలు కొరకు వేచియుండకుండ బలులను అర్పించి తిరుగుబాటును కనబరచాడు, ఈ పనిని యాజకుడు మాత్రమే చేయాలి. గద్దించబడిన తరువాత, అతడు మొండివానిగా మిగిలాడు చివరకు తన సింహాసనము కోల్పోవునట్లు చేసినది. అవిధేయత మరియు తిరుగుబాటు యొక్క ప్రతి కార్యము దాని ఫలితమును పొందుకొంటుంది.

తిరుగుబాటు ఒకరి అధికారమునకు లోబడు విషయములో తిరస్కరించునట్లు చేస్తుంది, అధికారములో ఉన్నవారికి లోబడు విషయము యొక్క ప్రాముఖ్యతను ఈ విషయము నొక్కిచెప్పుచున్నది. మన కుటుంబములలో, మనము మన తలిదండ్రులకు, భార్యభర్తలకు, పెద్దలకు, నిర్వాహకులకు, సంఘ నాయకులకు, కాపరులకు, పైవిచారణ అధికారులకు మరియు అత్యంత ప్రాముఖ్యముగా దేవునికి ఖచ్చితముగా మనము విధేయతను చూపించాలి.

తిరుగుబాటు హృదయమునకు సంబంధించినది, కేవలము ప్రవర్తనయే కాదు. మనలో మార్పు వచ్చుట కొరకు ఇది అక్కఱను సూచిస్తుంది.

బైబిల్ మనకు విలువైన పాఠములను తిరుగుబాటు గురించి బోధించుచున్నది.

తిరుగుబాటు చేయుట సోదె చెప్పుటయును పాపముతో సమానము మరియు దేవునిచేత అసహ్యించుకొనునది (1 సమూయేలు 15 : 23).

అయినను వారు తిరుగుబాటు చేసి ఆయన పరిశుద్ధాత్మను దుఃఖింపజేయగా ఆయన వారికి విరోధియాయెను తానే వారితో యుద్ధము చేసెను (యెషయా 63:10).

యెహోవా హస్తము మీకు విరోధముగా ఉండును (1 సమూయేలు 12 : 14 మరియు 15).

మారుమనస్సు పొందుటలో విఫలత చెందినట్లయితే దేవుడు మనలను నాశనమునకు అప్పగించునట్లు అది నడిపిస్తుంది (1 కొరింథీ... 5 : 5).

ప్రియమైన స్నేహితులారా, మన హృదయములు కఠినపరచబడినట్లయితే, మార్పును ఎదిరించుచున్నట్లయితే, వెచ్చదనము లేనట్లయితే, వాటిని మార్చుకొనే విషయములో దేవుని సహాయము కొరకు మనము ఖచ్చితముగా వెదకవలసిన వారమై యున్నాము. అంతమువరకు సహించినవాడెవడో వాడే రక్షింపబడును అని లేఖనము మనకు జ్ఞాపకము చేస్తుంది (మత్తయి 24:13). దేవుని పిలుపు మరియు బహుమతులు తిరుగులేనివి, గర్వము, మనలను మనము మోసపుచ్చుకొనుట, తిరుగుబాటు అను మొదలగు క్రియలద్వార మనము పరిశుద్ధాత్ముడిని ఆర్పుచున్నాము మరియు దేవుని ఉద్దేశమునుండి తప్పిపోవుచు, చివరకు ఓటమి పాలు చెందుచున్నాము. గర్వము యొక్క నాశనకరమైన ప్రభావములకు వ్యతిరేకముగా మనలను మనము కాపాడుకోవాలి మరియు మన పొరపాట్లను గ్రహించి వాటిని సరిచేసుకొని జీవిద్దాము అప్పుడే మనము మన జీవిత ఉద్దేశ ప్రకారముగా నడుచుకొనగలము. దేవుని చిత్తములో మన జీవితాలు ఉన్నాయా లేక లేవా అని మనలను మనము పరీక్షించుకొనుట అనే చాలా ప్రాముఖ్యమైన విషయము.

*********


## అత్యవసర అక్కఱలు

### నెహెమ్యా బైబిల్ కళాశాలలు

దేవుని పరిచర్యకొరకు ఒక సంవత్సరము శిక్షణపొందుటకు వ్యక్తులు కావలసియున్నారు.

1. ( స్త్రీ మరియు పురుషులు) సాయంకాల బైబిల్ కళాశాలలో తమిళ్ భాషనందు చదువుకొను విధ్యార్థులు
2. హిందీ తెలిసినవారు క్యాంపస్‌లో ఉంటు బైబిల్ కోర్సులను తీసుకొనుటకు.

సంప్రదించవలసిన సెల్ నంబర్.
98412 71858

కోత విస్తారముగా ఉన్నదిగాని పనివారు తక్కువగా ఉన్నారు. దయచేసి మాకు సహాయము చేయుటకు ముందుకు రమ్ము.

## కార్యాలయము

కంప్యూటర్ ఆపరేటర్లు లేక కంప్యూటర్ టైపిస్టులు మా సంఘ కార్యాలయములో పనిచేయుటకు కావలయును. గౌరవప్రదమైన జీతము ఇవ్వబడును

సంప్రదించవలసిన సెల్ నంబర్.
98412 71858


## చదువరులారా, శ్రద్ధతో గమనించండి!
## పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్ యొక్క జీవితచరిత్ర!

మేము పాస్టర్ యస్. శ్యామ్ సెల్వరాజ్ యొక్క జీవితచరిత్రను పుస్తక రూపములో ప్రచురించు కార్యమును పూర్తిచేయు చివరిదశలలో ఉన్నాము. మేము మీ సాక్ష్యములను కోరుకొనుచున్నాము, అవి పది వరుసలు మాత్రమే ఉండాలి మరియు అవి అతని పరిచర్య ద్వారా దేవుడు మీ ఆత్మీయ అభివృద్ధిలో ఏ విధముగా సహాయము చేశాడో తెలియజేసేవిగా ఉండాలి. అదనముగా, జీవితచరిత్రలో మీ చిత్రమును ఉంచుటకుగాను మీరు మాకు దానిని పంపించినట్లయితే మేము ఎంతగానో సంతోషించువారమైయున్నాము.

RNI.No.63655/95, Postal Regn.No.TN/CH/(C)/193/24-26 WPP.No.TN/PMG(CCR)/WPP-217/24-26

## ECHO OF HIS CALL
**Ministries**

**56th ANNIVERSARY** (1969 - 2024)

Gospel Crusades

09.08.2024, Friday
10.08.2024, Saturday
11.08.2024, Sunday
Time : 6.00 P.M.

Place:
**ECHO OF HIS CALL**
10, MOHAMMED ABDULLAH 2ND STREET,
CHEPAUK, CHENNAI - 600 005, INDIA.
98412 71858 **Please Pray!**

## ప్రతిధ్వనించు పిలుపు

16 భాషలలో మాసపత్రికలు, బైబిల్ కళాశాలలు, పోస్టల్‌కోర్సులు, సంఘస్థాపన, గ్రామ ఆంగ్ల ఉన్నత పాఠశాల, సువార్త ముద్రణాయంత్రము, క్రూసేడులు, సదస్సులు, సామాజికసేవలు మొదలగునవి.

**సంవత్సరపుకాలపు చందా : రూ॥ 100/-** **జీవితకాలపు చందా : రూ॥ 2000/-**

ప్రతిధ్వనించు పిలుపు పలురకముల కార్యక్రమాలు మీవంటి దేవుని బిడ్డలు ధారాళముగా పంపిన విరాళములు మరియు స్వేచ్ఛ అర్పణలతో కొనసాగించబడుచున్నది. ప్రతిధ్వనించు పిలుపునకు మరియు దాని కార్యక్రమములకు ప్రభువు మిమ్మును నడిపించిన విధముగా మీరు సహాయము చేయవచ్చు. సువార్త అందని ప్రదేశములకు సువార్త అందించుటకు మరియు సంఘములను స్థాపించుటకు మేము మీ సహాయమును కోరుచున్నాము.

ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక క్రమంతప్పకుండా పొందుకోవాలంటే మాకు వ్రాయండి మీరు మీ చిరునామా, ఈ-మెయిల్ మార్చినప్పుడెల్లా పాత మరియు క్రొత్త చిరునామాలు మాకు తెలియజేయండి.

16 భాషలలోని ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక మా వెబ్‌సైట్‌లలో కూడ అందుబాటులో ఉన్నది. మీరు అందులోనికి వెళ్ళి చదువగలరు మరియు డౌన్‌లోడ్ చేసుకొని చదివి ఆశీర్వాదము పొందగలరు.

మీ ఉత్తరములు, ప్రార్థనామనవులు మరియు మీ ఆర్థిక సహాయములు (మనియార్డర్స్, చెక్స్ లేక డిమాండ్ డ్రాఫ్ట్స్, నెఫ్ట్, పే పాల్ ( శ్యామ్ సెల్వ రాజ్, sam@echoofhiscall.org ) ఫోన్‌పే (98410 71858), గూగుల్‌పే (98410 71858), వెస్టరన్ యూనియన్, మనిగ్రామ్, మొదలగునవి) దయచేసి ప్రతిధ్వనించుపిలుపు అను క్రింది చిరునామాకు పంపించగలరు.

దయచేసి మీ ల్యాండ్‌ఫోన్ / సెల్‌ఫోన్ సంఖ్యలను మరియు ఈ-మెయిల్ చిరునామాలను నవీకరణ కొరకు పంపించుము.

Our address :

**ECHO OF HIS CALL**
10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA
PH: (+91-44) 2852 8282, 2852 9293, 2854 7766/ Cell: (+91) 98410 71852, 95661 31858 / E.mails: sam@echoofhiscall.org / biblecor@yahoo.co.in
Websites: www.echoofhiscall.org / www.stpaulsmatriculation.com

## OUR BANK DETAILS:

### *1. Bank : State Bank of India*

| | |
|---|---|
| Branch | : Triplicane, Chennai-5 |
| Name | : S. Sam Selva Raj |
| A/C No. | : 1023 2934 679 |
| IFSC | : SBIN 00 00 249 |
| SWIFT CODE | : SBI NIN BB 455 |

### *2. Bank : ICICI Bank*

| | |
|---|---|
| Branch | : Anna Salai, Chennai-6 |
| Name | : Echo of His Call |
| A/C No. | : 6038 0502 2319 |
| IFSC | : ICIC 000 6038 |

### *3. Bank : State Bank of India*

(This Account is for Tax Exemption for Indians only )

| | |
|---|---|
| Branch | : Triplicane, Chennai-5 |
| Name | : Echo of His Call Educational Trust |
| A/C No. | : 1023 2923 805 |
| IFSC | : SBIN 00 00 249 |

Google Pay: 98410 71858
PayPal : SAM SELVA RAJ
*****
E.mail : sam@echoofhiscall.org

**YOU CAN SEND YOUR DONATION ONLINE ALSO**

Regd. with the RNI under No . 63655/95
Licenced to post without pre-payment
Postal Regn. No. TN/CH (C) /193/24-26
Licence No. WPP. No. TN/PMG (CCR)/WPP-217/24-26
Date of Publication: First week of every month
Date of Posting : 5th & 6th of every month Posted at "Egmore RMS / 1 Patrika Channel"
on 6th JULY, 2024

If un-delivered please return to:
**ECHO OF HIS CALL (TELUGU)**
P.O. Box No. 2957, Chepauk, Chennai - 600 005, INDIA.
Phone: (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766

*JESUS LOVES YOU!*

To

*GOD BLESS YOU!*

Owned and published by **S. Sam Selva Raj** from New No. 8 & 10, Old No.18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005 and printed by **S. Sam Selva Raj** at **Echo of His Call Printers,** New No. 8 & 10, Old No.18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005. Editor: **S. Sam Selva Raj.**